


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబరు 9, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-

# గజగజలాడిస్తున్న చలి

వ్యవసాయం, ఆరోగ్యం, రవాణా రంగాలపై ప్రతికూల ప్రభావం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణుల హెచ్చరిక

చలి దెబ్బ తట్టుకునే ఏర్పాట్లకు ప్రభుత్వ పిలుపు

రాత్రిపూట ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోతున్నాయి



హైదరాబాద్: తెలంగాణలో ఈ ఏడాది శీతాకాలం అనూహ్యంగా వేగం పెంచుకుంది. గత వారం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా 11-13 డిగ్రీల వరకు పడిపోయాయి. ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్ ప్రాంతాల్లో తెల్లవారుజామున చల్లని గాలులు కమ్ముకుని పొగమంచు అలుముకుంది. హైదరాబాద్‌లోనూ సాధారణంగా 20 డిగ్రీల వద్ద ఉండే రాత్రి ఉష్ణోగ్రతలు ఇప్పుడు 16?-17 డిగ్రీలకు తగ్గాయి. వాతావరణ శాఖ ప్రకారం, ఈ మార్పుకు ఉత్తర గాలుల ప్రభావం ప్రధాన కారణం. దక్షిణ తూర్పు వాతావరణంలో

(మిగతా 2వ పేజీలో)



## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు: మహేశ్ కుమార్ గౌడ్

ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని విమర్శ

ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందన్న టీపీసీసీ చీఫ్

మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదన్న మీనాక్షి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను



## ఫేక్ ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలి: సీఎం చంద్రబాబు

ప్రతి ప్రజాప్రతినిధి వారానికోసారి 'ప్రజా వేదిక' నిర్వహించాలని స్పష్టీకరణ

కొత్తగా వచ్చిన వారి కన్నా పార్టీ సీనియర్లకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచన

పింఛన్లు, సంక్షేమ కార్యక్రమాల్లో నేతలు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశం

ప్రతి ఒక్కరి పనితీరుపై తన వద్ద సమాచారం ఉందన్న ముఖ్యమంత్రి

అమరావతి: వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ కార్యాలయ విభాగాలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన నేతలకు కీలక దిశానిర్దేశం చేశారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణం, మొంథా తుపాను సహాయక చర్యలపై వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. పేదలకు మెరుగైన వైద్యం, విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, దానిని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తుపాను సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా నిలిస్తే, జగన్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రజా సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని నేతలకు హితవు పలికారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి వారంలో ఒక రోజు కచ్చితంగా 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించాలని ఆదేశించారు. నియోజకవర్గ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా, ఆ తర్వాత రాష్ట్ర స్థాయిలో పరిష్కరించే బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని గుర్తుచేశారు. ఇటీవల ఎమ్మెల్యేలు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి

## ప్రజల దృష్టి మరల్చేందుకే నాపై రేవంత్‌రెడ్డి ఆరోపణలు: కిషన్‌రెడ్డి

ఎన్నికల హామీల అమలులో రేవంత్ విఫలమయ్యారన్న కిషన్ రెడ్డి

హైకమాండ్‌కు భయపడే కేసీఆర్‌పై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ

తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని రేవంత్, కేసీఆర్‌కు సవాల్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి తనపైన, బీజేపీపైన తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల్లో ఇచ్చిన హామీల గురించి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదు? ఆ హామీలను ఎప్పుడు అమలు చేస్తారో చెప్పాలి. ఆ విషయం పక్కన పెట్టి బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ చరిత్రలోనే ఒకేసారి అత్యధిక రహదారి పనులు ప్రారంభం

రూ.60,799 కోట్లతో నిర్మాణం, మరో రూ.28 వేల కోట్ల ప్రాజెక్టులు ప్రతిపాదనలో

హైదరాబాద్-విజయవాడ రహదారి 8 లేన్లుగా విస్తరణ

రీజినల్ రింగ్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్‌లతో రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి





## జీ-20 సదస్సును బహిష్కరిస్తున్నాం : ట్రంప్ సంచలన ప్రకటన



## కాలినడకన అడవుల్లో తిరిగిన పవన్ కల్యాణ్

అడవిలో 4 కిలోమీటర్లకు పైగా ప్రయాణం, 2 కిలోమీటర్ల కాలినడక

ఎర్రచందనం, అరుదైన మొక్కల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్న పవన్

రిజర్వ్ ఫారెస్ట్ వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతం పరిశీలన

ఎర్రచందనం స్మగ్లింగ్, నిరోధక చర్యలపై అధికారులతో సమీక్ష

గుంటి మడుగు వాగు వద్ద కూర్చుని పరిసరాలను ఆసక్తిగా గమనించిన వైనం

## సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజల చెంతకు చేరి

## గొంతు తడిపిన జీవజలం

# నల్లాల బావి!





**నాటి మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ సహకారం సర్పంచ్ రామశంకర్ సంకల్పంతో నిర్మించిన బావి!**

**మేస్త్రి గొల్లూరి బుగ్గ రాములు, సగరుల హస్తకళ నైపుణ్యంతో నిర్మించిన నల్లాల భావి!**



సంస్థాన్ నారాయణపురం గ్రామం ప్రజలకు 1965 కు ముందు కాలనీలకు మంచి నీటి సౌకర్యం లేదు.! నాడు గ్రామంలో చిన్న బావులు ఉండేటివి ఆ ప్రాంతంలో ఉన్న చిన్న బావిలో నీళ్లు చేదుకొని త్రాగు నీళ్లు వాడేవారు, ఇలా ఏ ప్రాంతంలో వాళ్లు ఆ ప్రాంతాల్లో బావి దగ్గర నీళ్లు తోడుకొని త్రాగునీరును ఉపయోగించుకునేవాళ్లు గ్రామంలో ప్రతి కాలనీలకు గ్రామంలో ప్రతిమంచినీటి సౌకర్యం లేదు.!

**1965లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో( 2) గ్రామాలకు ం ప్రతి కాలనీకి త్రాగునీటి సౌకర్యం కోసం నిధులు మంజూరు**

నాటి ప్రభుత్వం గ్రామాలలో ప్రతి కాలనీకి త్రాగునీరు పైప్ లైన్ ద్వారా అందించాలనే లక్ష్యంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2 గ్రామాలకు నిధులు మంజూరు చేయగా. నాటి మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషితో హుజూర్నగర్, సంస్థాన్ నారాయణపూర్ గ్రామాలను ఎంపిక చేయడంతో, మన గ్రామ నల్లాల బావి నిర్మాణం చెందింది, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నీటి సౌకర్యంలో మన గ్రామం ఆనాడే ముందంజలో ఉంది,

**సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజల చెంతకు చేరి గొంతు తడిపిన జీవజలం నల్లల భావి**

సంస్థాన్ నారాయణపురం గ్రామంలో 1965 సంవత్సరంలో గ్రామ ప్రజలకు నీటి సమస్యలు రాకుండా ఉండడానికి ఒక సంకల్పంతో నిర్మించిన కట్టడమే నల్లాల భావి విశాలమైన 80 ఫీట్ల లోతు, 40 ఫీట్ల వెడల్పుతో రౌండ్ ఆకారంతో గ్రానైట్ తో నిర్మించిన అద్భుత కట్టడం నల్లాల భావి, గ్రామంలోని ప్రతి కాలనీకి పైప్ లైన్ ద్వారా ప్రతి కాలనీలో నల్లాలు ఏర్పాటు చేసి, మంచి నీటిని అందించి నీటి సమస్య లేకుండా నాడు గ్రామ పెద్దల కృషి గ్రామానికి ఉపయోగపడ్డ భావి నాటి నల్లాల భావి

**ఉప్పరి గొల్లూరి బుగ్గ రాములు, సగరుల హస్తకళ నైపుణ్యంతో నిర్మించిన బావి**

ఊట బావులు, మట్టి బావులు తువ్వడం సహజం.! కానీ 80 ఫీట్ల లోతు 40 ఫీట్ల వెడల్పు తో గ్రానైట్ తో రౌండ్ ఆకారంలో ఒక బావిని నిర్మించాలంటే అదొక పెద్ద సాహసమే.! నాటి సర్పంచ్ రామ శంకర్ పంతులు సంస్థాన్ గ్రామ మేస్త్రి లను పిలిపించి గ్రామ ప్రజల చెంతకు మీరు చేరాలంటే, వారి గొంతు తడపాలంటే, అన్ని కాలనీలకు మంచినీరు రావాలంటే, ఒక పెద్ద బావిని తవ్వి గ్రానైట్ తో నిర్మించాలని ఈ నిర్మాణం మీ వల్ల అవుతుందా.! లేదా.! నగరాల నుంచి మేస్త్రీలను తీసుకురావాలా అనే సమావేశంలో తెలుపగా ఈ నిర్మాణాన్ని నేను చేపడతానని మేస్త్రి ఉప్పరి గొల్లూరి బుగ్గ రాములు ముందుకు వచ్చి నారాయణపూర్ గ్రామ సగరులతో ఆ నిర్మాణాన్ని రోజువారీగా 50 మందికి పైగా పనివాళ్లతో( 1) సంవత్సరంలోపు నిర్మించి (సగర) ఉప్పరుల పనితనాన్ని జిల్లా వ్యాప్తంగా వ్యాపించేలా, గ్రామానికి పేరు వచ్చేలా కృషిచేసిన గొల్లూరి బుగ్గ రాములు ను నాడు గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు,

**నల్లాల బావిని మరమ్మతులు చేయించి పైకప్పు స్లాబు వేసి నీటిని డంపు చేసుకోవడం ఎంతో అవసరం!**

**శిథిలావస్థలో ఉన్న నల్లాల బావిని మరమ్మతులు చేయించి, పైకప్పు స్లాబు వేయించి మంచినీటి డంపుగా ఏర్పాటు చేసుకుంటే కరువు సమయంలో సంస్థాన్ గ్రామ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పలువురు నాయకులు, రాజకీయ విశ్లేషకులు, గ్రామ పెద్దల మనసులో ఉన్న మాట.! ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని ప్రజల విన్నపం!**

**వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్**

---

## తెలంగాణ చరిత్రలోనే ఒకేసారి అత్యధిక

# రహదారి పనులు ప్రారంభం

**రూ.60,799 కోట్లతో నిర్మాణం, మరో రూ.28 వేల కోట్ల ప్రాజెక్టులు ప్రతిపాదనలో**

**హైదరాబాద్-విజయవాడ రహదారి 8 లేన్లుగా విస్తరణ**

**రీజనల్ రింగ్ రోడ్, ఎలివేటెడ్ కారిడార్‌లతో రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది**

**ప్రతి 15 రోజులకు సీఎం, డిప్యూటీ సీఎం సమీక్షతో వేగవంతమైన అమలు**

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి**



హైదరాబాద్: రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో రూ.60,799 కోట్ల వ్యయంతో రహదారి నిర్మాణాలు చేపడుతున్నట్లు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. అదనంగా రూ.28 వేల కోట్లతో మన్ననూరు%-%శ్రీశైలం, ఫ్యూచర్ సిటీ%-%బందరు పోర్ట్ మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రాజెక్టులు ప్రతిపాదనలో ఉన్నాయని తెలిపారు. ఈ మేరకు శనివారం మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులు తెలంగాణ వైపు ఆకర్షితులు కావడానికి మౌలిక సదుపాయాల ప్రగతి ముఖ్యమని పేర్కొన్నారు. అబ్దుల్లాపూర్ ఇండస్ట్రియల్ పార్కు నుంచి విజయవాడ వరకూ ఉన్న 4 లేన్ల జాతీయ రహదారిని 8 లేన్లుగా విస్తరించనున్నట్లు కోమటిరెడ్డి వెల్లడించారు. ప్రధాన రహదారిగా 6 లేన్లు, సర్వీస్ రోడ్లుగా 2 లేన్లు ఉండనున్నాయని చెప్పారు. ఈ నిర్మాణానికి రూ.10,400 కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రగతిని మలిచే రీజినల్ రింగ్ రోడ్ (ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణానికి రూ.36,000 కోట్లు కేటాయించామని అన్నారు.

**గ్రామీణ రహదారుల విస్తరణ, హెచ్‌ఏఎం ప్రాజెక్టులు**

ఆరు లేన్ల ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టు అన్ని జిల్లాలను కలుపుతుందని తెలిపారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్లను డబుల్ లేన్లుగా విస్తరించడం జరుగుతుందని చెప్పారు. రూ.11,399 కోట్ల హెచ్‌ఏఎం ప్రాజెక్టుకు టెండర్లు త్వరలో ఆహ్వానించనున్నట్లు వెల్లడించారు. మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు 52 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రూ.8,000 కోట్ల ప్రాజెక్టు ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని మంత్రి తెలిపారు. రహదారులపై ప్రమాదాలు తగ్గేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ పనులకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నల్లగొండ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సీఎం, డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించనున్నారని తెలిపారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి సారి కేంద్ర మంత్రులను కలుసి ఒత్తిడి తేవడం వల్లే రహదారుల రంగంలో విశేష ప్రగతి సాధ్యమైందని కోమటిరెడ్డి వివరించారు.

---

# మాతృభాషలోనే న్యాయం: ప్రధాని మోదీ

**తీర్పులు స్థానిక భాషల్లోకి.. న్యాయానికి కొత్త దిశ..**

**లీగల్ ఎయిడ్ సిస్టమ్ ద్వారా లక్షల కేసుల పరిష్కారం**

**సమాన న్యాయం - సమగ్ర భారతానికి పునాది: ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ: ప్రతి పౌరుడికీ న్యాయం అర్థమయ్యే భాషలో అందాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. సుప్రీంకోర్టు ప్రాంగణంలో జరిగిన 'న్యాయ సహాయ వ్యవస్థల బలోపేతం' జాతీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ, స్థానిక భాషల్లో తీర్పులు ఇవ్వడం ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందని అన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులు, సామాజిక నేపథ్యం ఏదైనా న్యాయం అందరికీ సమానంగా ఉండాలని మోదీ స్పష్టం చేశారు. సులభతర న్యాయం ద్వారానే సామాజిక సమానత్వం సాధ్యమని తెలిపారు. సుప్రీంకోర్టు ఇప్పటికే 80 వేలకుపైగా తీర్పులను 18 భారతీయ భాషల్లోకి అనువదించడం ఒక విప్లవాత్మక మార్పుగా అభివర్ణించారు. హైకోర్టులు, జిల్లా కోర్టులు కూడా ఈ మార్గంలో అడుగులు వేయాలని సూచించారు. ప్రజల మాతృభాషలో న్యాయపత్రాలు అందుబాటులోకి వస్తే వివాదాలు తగ్గి అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. పేదలకు న్యాయం అందించడంలో ప్రభుత్వ లీగల్ ఎయిడ్ సిస్టమ్ కీలక పాత్ర పోషిస్తోందని మోదీ చెప్పారు. ప్రభుత్వ సహకారంతో లక్షలాది వివాదాలు పరిష్కారం అయ్యాయని వివరించారు. కక్షిదారులు తమ భాషలో తీర్పు అర్థం చేసుకునేలా చేయడం న్యాయ ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందని తెలిపారు. న్యాయ వ్యవస్థలో డిజిటల్ పరివర్తన కొనసాగుతోందని ప్రధాని చెప్పారు. ఈ-కోర్టు ప్రాజెక్టు, వర్చువల్ విచారణలు, ఆన్‌లైన్ పత్రాలు ప్రజలకు సౌలభ్యం కలిగిస్తున్నాయని వివరించారు. టెక్నాలజీతో కోర్టు సమయాల ఆదా, పారదర్శకత పెరుగుతోందని పేర్కొన్నారు. గత పదకొండు సంవత్సరాల్లో 40 వేలకుపైగా నియమ నిబంధనలను రద్దు చేశామని మోదీ తెలిపారు. "జన్ విశ్వాస్ చట్టం" ద్వారా 3,400 నేరపరమైన నిబంధనలను సడలించాం, 1,500 చట్టాలను పూర్తిగా రద్దు చేశామని వెల్లడించారు. భారతీయ న్యాయ సంహిత రూపంలో సమగ్ర చట్టపరమైన మార్పులు తీసుకొచ్చామని వివరించారు. వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వ విధానం (మిడియేషన్) సమర్థవంతమని పేర్కొన్నారు. ఇది ప్రజల సమయాన్ని, ఖర్చును తగ్గించే మార్గమని అన్నారు. న్యాయం సమయానికి అందితేనే ప్రజాస్వామ్యం బలపడుతుందని ప్రధాని అన్నారు. ప్రతి పౌరుడికీ న్యాయం చేరే దేశం నిర్మించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, న్యాయ సమానత్వం - ఇవే నూతన భారత నిర్మాణానికి ఆధారం అవుతాయని తెలిపారు.

# తెలంగాణ రైతులు పండించిన గోధుమలతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని రూపకల్పన చేయించిన శివచరణ్‌రెడ్డి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా తన అభిమానాన్ని చాటుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి**




ఎల్బీనగర్,8 నవంబర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగాప్రజా పాలనలో తెలంగాణ రైతులు పండించిన గోధుమలతో రేవంత్ రెడ్డి చిత్ర పటాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి రూపకల్పన చేయించారు.అనంతరం అస్సాం రాష్ట్రంలోని అత్యంత ఎత్తైన పర్వత శిఖరం మౌంట్ టూమ్జాంగ్ పర్వత శిఖరంపైపర్వత రోహకుడితో ఎనుముల రేవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి పై తమకున్న అభిమానాన్ని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి చాటుకున్నారు.ఈ సందర్భంగా జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బి.ఆర్.ఎస్ దొరలపాలనలో అట్టడుగు బలహీన వర్గాల ప్రజలను అన్యాయానికి అక్రమాలకు




గురిచేస్తూతెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టి వేశారని అన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చీకటైనా తెలంగాణకు వెలుగుల రంగ్గులు అద్దుతూ రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరెస్టు శిఖరాలకు ఎక్కిస్తున్న ఘనత రేవంత్ రెడ్డిదని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రధానం

**సంఘటన స్థలానికి చేరుకొని సీఎం చిత్రపటాన్ని తొలగించిన పోలీసులు**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగేం భీమలింగం ఆలయం వద్ద బిజెపి శ్రేణులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు నాడు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పిండ ప్రదానం కార్యక్రమాన్ని నిర్వహించారు, బిజెపి శ్రేణులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి హామీ ఇచ్చి పనులు ప్రారంభించకపోవడంపై ఈ పిండ ప్రధానం నిరసన కార్యక్రమం చేశామని తెలిపారు, పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని తొలగించారు

# ఎల్బీనగర్ లోనీ పల్లవి గార్డెన్ లో శ్రీ గాయత్రి కాలేజ్ సంబరాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 08 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ గాయత్రీ కళాశాల విద్యార్థిని,విద్యార్థులు నిర్వహించిన కాలేజీ ఫెస్ట్ ఎల్బీనగర్ లోనీ పల్లవి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చౌటుప్పల్ లో కళాశాల స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి అయినవని ఎందరో విద్యార్థులను మన దేశం లో విదేశాల్లో డాక్టర్ గాను, ఇంజనీర్లు గాను,అకౌంటెంట్ లు పని చేస్తున్నారు..ఈ ఘనత శ్రీ గాయత్రి కాలేజీ కె దక్కిందన్నారు.క్రమశిక్షణ తో పాటు ఉత్తమ విద్యకు మారుపేరు శ్రీ గాయత్రి కాలేజీ. ఎలాంటి లాభాపేక్ష లేకుండా కాలేజీని నడుపుతున్నామని తెలిపారు. అత్యుత్తమ విద్యను అందించడానికి ఎల్లప్పుడూ ప్రయత్నం చేస్తున్నామని ఈ కాలేజీలో చదివే విద్యార్థి ఎలాంటి ఆందోళన భయం లేకుండా చదువుకోవడానికి అవకాశం ఉంటుందని,మోటివేషన్ క్లాసులు నేనే స్వయంగా ఇస్తానని అందుకే మాకు రాష్ట్రస్థాయి ర్యాంకు లు సాధ్యపడుతున్నాయని అప్సెట్ ఐఐటీల్లో మన విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. శ్రీ గాయత్రి కళాశాల చైర్మన్ శ్రీ బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ చదువు ఒక్కటే జీవితాన్ని మార్చుతుంది. చదువులో రాణిస్తే గౌరవం డబ్బు వాటంతట అవే వస్తాయని తెలిపారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన ఏజేకే అబ్దుల్ కలాం దేశానికి రాష్ట్రపతి అయ్యారని దానికి కారణం విద్య పేదవారికి ఆ



పుట్టడం మన తప్పు కాదు కానీ పేదవారీగా చనిపోవడం మన తప్పని జీవితంలో ఉన్నత శిఖరాలని చేరుకొని మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు.విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు ఆటపాటలతో నృత్యాలతో కన్నుల విందు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు ఆధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

# జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం ఖాయం

కల్వకుర్తి, నవంబర్ 8 మిర్రర్ ప్రతినిధి:– జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం ఖాయమని ఊర్కొండ మండల బీజేపీ నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఊర్కొండ మండల బీజేపీ నాయకులు జూబ్లీహిల్స్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల గ్యాస్ పథకం, అయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకం, జల్ జీవన్ మిషన్, స్టాండ్ అప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా వంటి పథకాల ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది కుటుంబాలకు లాభం చేకూరిందని వివరించారు. ఈ పథకాలు ప్రతి వర్గానికీ ఉపయోగపడే విధంగా రూపకల్పన చేయబడ్డాయని తెలిపారు.అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల కొనసాగింపుకై బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కుల, మత, వర్గ భేదాలకు అతీతంగా ప్రజలందరూ బీజేపీ అభ్యర్థికి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో ఊర్కొండ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పరుశురాం, నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్‌లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 8 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ కట్ చేసి కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. అనంతరం గోపి రాజారెడ్డి మరియు మ్యాకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి కోసం అవిశ్రాంతంగా శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం హర్షనీయమని ఆయన రాష్ట్ర భవిష్యత్తు ప్రపంచంలోనే గొప్ప స్థాయిలో తీసుకురావడానికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వాటి వలన ప్రజల్లో అద్భుతమైన మార్పుతో పాటు సంక్షేమం సౌలభ్యం హక్కుల రక్షణ జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంట్ బిల్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో అవగాహన ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యాకల రమేష్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, పట్టణ సీనియర్ నాయకులు ఎద్దండి భూమరెడ్డి , బాపురపు నరసయ్య, కటిపెల్లి రాంరెడ్డి, బత్తిని భూమయ్య, అత్తినేని గంగారెడ్డి, బొంగిని భూమగౌడ్ ,గడ్డం గంగిరెడ్డి, చింతలపెల్లి గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి ,నాగిరెడ్డి తిరుపతి , రాజరెడ్డి, నాగేష్ కొమురయ్య, కసావేని రాజేష్, కట్ల నర్సయ్య, తలారి రాజేష్ ,కుశనపెల్లి



అశోక్ ,ఏలేటి రాజేందర్, శ్రీకాంత్ , ఏనుగంటి రవి ,మల్లయ్య,గుండేటి ఆనందం, రాజేందర్, కడకుంట్ల నరేష్, ఎల్లేష్, దువ్వాక రాజరెడ్డి, నాగుల మహేష్, ఆఫీజ్ , బత్తిని నాగరాజు,రాకేష్ నాయక్ , సాగర్, సంతోష్, పోతు శ్రీను, రాజీవ్,సందేల గణేష్,బొదాసు జలపతి , బొద్దుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాది గా హైకోర్టు లో పట్టా పత్రం అందుకున్న గట్టు మొగలయ్య ముదిరాజ్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 08

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామస్తులైన గట్టు యాదయ్య, యాదమ్మ కుమారుడైన గట్టు మొగలయ్య ముదిరాజ్ శనివారం రోజున హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ లోని స్టేట్ బార్ కౌన్సిల్ అధికారుల ద్వారా న్యాయవాది ఎన్రోల్మెంట్ పత్రం, గుర్తింపు కార్డు అందుకోన్నారు. ఈ సందర్భంగా గట్టు మొగలయ్య మాట్లాడుతూ మా వద్దకు ప్రజల నుంచి వచ్చిన చట్టబద్ధమైన సమస్యలను న్యాయవాదిగా సత్వర న్యాయం అందించడానికి కృషి చేస్తానని ,నాకు లా పట్టా పొందడానికి సహకరించిన నా తల్లిదండ్రు లకు, బంధువులకు, మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది .



# భైరు వెంకన్నకు ఘన స్వాగతం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 08

రామోజీ ఫిలిం సిటీ లోఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ (మ్యూజికల్ ఈవెంట్ )సంగీత కార్యక్రమానికి సూర్యపేట నుంచి రామోజీ ఫిలిం సిటీకి వెళుతున్న సందర్భంగా చౌటుప్పల్ అఖిలభారత చిరంజీవి యువత కార్యనిర్వాహణ అధ్యక్షులు బైరు వెంకన్న కి చౌటుప్పల్ లో ఘనంగా స్వాగతం పలికారు. చిరంజీవి అఖిల భారత యువత ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో చేపడుతున్న సేవా కార్యక్రమాలు ముమ్మందు చేసే కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.ఈ సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో అవయవ దాన కార్యక్రమం ఏర్పాటు గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు పర్నె శివారెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రమేష్ ,పెద్దగొని లింగస్వామి, గంగాపురం మహేశ్,చెరుకు లింగస్వామి, కానుగు గణేశ్, సంజయ్, శ్రీకాంత్, శివ అభిమానులు పాల్గొన్నారు



# మానవత్వానికి ప్రతిరూపం ం సఖి కేంద్రం

కల్వకుర్తి నవంబర్ 8 మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి పట్టణానికి చెందిన కప్పేర లక్ష్మి (30) భర్త రాములు మృతి చెందడంతో ముగ్గురు చిన్న పిల్లలు అనూష (4), కాసీం (3), కన్నయ్య (1) తో అనాథ స్థితిలో మిగిలిపోయింది. నివాసం లేక కల్వకుర్తి బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పిల్లలతో సహా తిరుగుతుండగా ఈ దృశ్యం కల్వకుర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్ దృష్టికి వచ్చింది.తక్షణమే ఆయన ఈ విషయాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా సఖి కేంద్రం అధికారులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న సఖి కేంద్రం లీగల్ కౌన్సిలర్ టీ. సరిత తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని లక్ష్మికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం తల్లి లక్ష్మిని, ఆమె ముగ్గురు చిన్నారులను జిల్లా సఖి కేంద్రానికి తరలించి అవసరమైన సదుపాయాలు కల్పించారు.ఈ సందర్భంగా సత్వర స్పందనతో సహాయం అందించిన సఖి కేంద్ర సిబ్బందికి బాబిదేవ్ కృతజ్ఞతలు తెలిపారు.





# బోయ అంజయ్య ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

**-ఘనంగా బోయ అంజయ్య వర్ధంతి వేడుకలు**

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 08

కాంగ్రెస్ నాయకుడు బోయ అంజయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో శనివారం రోజున బోయ అంజయ్య 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ సమన్వయకర్త పప్పు రాజు గౌడ్, మొదుగల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు సుర్వీ నరసింహ గౌడ్,మండల అధ్యక్షులు బోయ దేవేందర్ లు పాల్గొని బోయ అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ..పార్టీ జెండా కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన వ్యక్తి బోయ అంజయ్య అని కొనియాడారు.నేటి యువత వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బోయ వెంకట్, ఎండి గౌస్ కాన్, బోయ రామచందర్, బత్తుల విప్లవ్ గౌడ్,బక్క శ్రీనాథ్, అర్థ వెంకట్ రెడ్డి,ఊదరి నరసింహ, వీరమల్ల సత్యయ్య గౌడ్ రాచకొండ భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి లో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కల్వకుర్తి నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. అనంతరం కల్వకుర్తి వృధా శ్రమంలో బియ్యం నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సుదర్శన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి కొండల్ మాజీ కౌన్సిలర్లు షాన్ వాజ్ ఖాన్ గోరటి శ్రీనివాసులు రవీందర్ నాయకులు పాండురంగారెడ్డి చిత్తారి శీను హరిదాసు జమ్ముల శ్రీకాంత్ నాని యాదవ్ పోల ప్రవీణ్ భాస్కర్ పడకంటి వెంకటేష్ దున్న సురేష్ శేఖర్ రామకృష్ణ చంద్రయ్య మహేందర్ శ్రీశైలం వంశీ పరుశరామ్ మహిళా నాయకురాలు రేష్మ బేగం రెహనా రజిత తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### - ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ

కల్వకుర్తి నవంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గారికి పుష్పగుచ్ఛం అందజేసి ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయం

## పి.టి.సి మెంబర్ గా కాయితి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 08

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి.మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కాయితి శంకర్ శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు శనివారం చొప్పదండి నవోదయ విద్యాలయం లో పేరెంట్స్, టీచర్స్ జనరల్ బాడి సమావేశం ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షన జరుగగా ఈ సమావేశంలో పేరెంట్స్ రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పిసిసి మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో విద్యాలయ పి.టి.సి మెంబర్ గా ఎన్నుకున్నందుకు పేరెంట్స్ కు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాలయం అభివృద్ధి కోసం కృషిచేస్తానని కాయితి శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పేరెంట్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శంకర్ పల్లి లిటిల్ స్టార్స్ హైస్కూల్లో ఎల్. ఎల్. సి కార్యక్రమం...



శంకర్ పల్లి: వార్త మిర్రర్ నవంబర్ 8 : శంకర్ పల్లి పట్టణంలోని లిటిల్ స్టార్స్ హై స్కూలు శనివారం లెర్నర్ లీడ్ కాన్ఫరెన్స్( ఎల్ ఎల్ సి) కార్యక్రమం పాఠశాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో చాలా చురుకుగా పాల్గొని అన్ని విషయాలు చాలా చక్కగా వివరించారు. చార్టులు, సైన్స్ లో గల విషయాలు చాలా చక్కగా చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై బి. శ్రీశైలం, పట్టణంలోని చైతన్య, జాగృతి కళాశాల అధ్యాపకులు, శంకర్ పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గండేటి శ్రీనాథ్ గౌడ్ పాల్గొన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో ఇంకా ఎన్నో జరపాలని అన్నారు. ఈ కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఎంతో ఉత్సవం కలిగేస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. తమ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు పాఠశాల కరస్పాండెంట్ సంజిత్ కుమార్ తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు పాఠశాల ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను

## ఆశీర్వదించిన పల్లె రవికుమార్ గౌడ్

చండూరు వార్త మిర్రర్ ప్రతినిధి : మునుగోడు నియోజకవర్గం చండూరు మునిసిపాలిటీ మాజీ చైర్పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న ముదిరాజ్ కుమారుడు సందీప్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. మాజీ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, మాజీ టి ఎస్ సి ఎస్ చెర్మెన్ బొబ్బిల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యూవజన నాయకులు పోలె లోకేష్, బొంబారపోయిన సైదులు, చేరుక్కు శివ, పాక రాజు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# సంస్థాన్ లో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 08( వార్త మిర్రర్)

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నారాయణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించడం మహాలక్ష్మి పథకం రైతు రుణమాపి దీపం పథకం ఇందిరమ్మ ఇండ్లు సన్న బియ్యం .తెల్ల రేషన్ కార్డులు ప్రజా పాలన ఇచ్చి తెలంగాణ ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేని చెప్పారు .ఈ సందర్భంగా జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అనంతరం వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ. ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర. బిసి సెల్ మండల అధ్యక్షులు రత్తిపెల్లి యాదయ్య, మాజీ వార్డ్ మెంబర్ బొమ్మరబోయిన రవికుమార్ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల లింగస్వామి గార్లపాటి వెంకటేశ్వర్లు గుప్తా .పాలకూర స్వామి గౌడ్ .గుండమల్ల బాలకృష్ణ కడారి యశ్వంత్ యాదవ్ వనమోని వెంకటేశం. చింతల లింగస్వామి పెద్దగోని విష్ణు,అంతటి స్వామి రేవనపల్లి గోపాలు గుండమల్ల బలరాం ఎండి యూసుఫ్,అబ్బనగోని వంశీ యాదవ్,చెరుకుపల్లి శివ,బద్దుల యాదగిరి యాదవ్,బల్గురు శివ,వలిగొండ మాధవులు,గుండమల్ల బాలకృష్ణ, బాలగోని



భూపాల్ ఏపూరి గోపాలు రాపర్తి బాలయ్య. ఉప్పర గోని జంగయ్య రాస మల్ల వెంకటయ్య .రాస మల గాలయ్య ఉప్పరగోని అంజయ్య మహేశ్వరం విగ్నేశ్వర్ ఈసం శివకుమార్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# మత్తుమందు టాబ్లెట్స్ విక్రయిస్తున్న ముఠా సభ్యుల అరెస్టు

మిర్యాలగూడ , నవంబర్ 8:-( వార్త మిర్రర్) మిర్యాలగూడలో అక్రమంగా మత్తు మాత్రలు విక్రయిస్తున్న ముగ్గురు నిందితుల ముఠాను అరెస్టు చేసినట్టు మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. శనివారం సాయంత్రం స్థానిక ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో నిందితులను ప్రవేశ పెట్టి రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణపై ఉక్కుపాదం మోపెందుకు విశ్వసనీయ సమాచారంతో నిరంతర నిఘా పెట్టి శనివారం ఉదయం సుమారు ఆరున్నర గంటలకు ఈదులగూడ సెంటర్ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించగా వారిని ఆపి విచారించగా మత్తు మాత్రల కోసం కారంపూడిలోని వీరభద్ర మెడికల్ అండ్ ఫాన్సీ షాపులో కొనుక్కోచ్చినట్టు తెలిపారన్నారు.తహసీల్దార్ కు రిక్విజిషన్ పంపి ఇద్దరు ప్రభుత్వ ఇద్దరు సిబ్బందిని పంపగా పంచానామా నిర్వహించి అరెస్టు జెసినట్టు తెలిపారు. వారిలో మిర్యాలగూడ పట్టణం సీతారాంపురంకు చెందిన మచ్చ నవీన్, నక్క మహేష్, పల్నాడు జిల్లా కారంపూడికి చెందిన శెట్టి హనుమంతరావు, శెట్టి జయరాంప్రసాద్ లని తెలిపారు. వారి వద్ద ఉన్న సంచుల నుండి స్పాస్మో ప్రోక్సీ వాన్ ప్లస్ టాబ్లెట్స్ 8 ఉన్న ఒక్కో స్ట్రిప్ రూ.150లు విలువైనవి 12స్ట్రిప్స్ మొత్తం 288టాబ్లెట్స్ (172.8గ్రామ్స్)స్వాదీనం చేసుకున్నామని నిందితులలో శెట్టి జయరాంప్రసాద్ పరారిలో ఉన్నాడని ఆయన తెలిపారు. మచ్చ నవీన్, నక్క మహేష్ గత కొంతకాలంగా మత్తు కోసం పల్నాడు జిల్లా కారంపూడి గ్రామంలో శెట్టి హనుమంతరావు, శెట్టి జయరాం ప్రసాద్ ల వీరభద్ర మెడికల్ అండ్ ఫాన్సీ షాపు నుండి స్పాస్మో ప్రోగ్జివన్ ప్లస్ టాబ్లెట్స్ డాక్టర్ ప్రెస్క్రిప్షన్ లేకుండా 8 టాబ్లెట్ల స్ట్రిప్ రూ. 150లకు విక్రయస్తూ అక్రమంగా వ్యాపారం చేస్తూ లాభాలు గడించారన్నారు. వారిపై సెక్షన్ 318(4), 316(2)బిఎన్ఎస్,



23(%ఎ),27(ఖ%)ఆఫ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ కింద కేసులు ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. మచ్చ మహేష్ వద్ద 3స్ట్రిప్స్, నక్క మహేష్ నుండి 3స్ట్రిప్స్, వీరభద్ర మెడికల్ ఫ్యాన్సీ షాపు నుండి 10 స్ట్రిప్స్ స్పస్మో ప్రోక్సీవన్ ప్లస్ స్వాధీనం చెసుకున్నట్టు తెలిపారు. కేసును చేదించిన ఇన్స్పెక్టర్ ఎం. నాగభూషణరావు, ఎస్ఐ ఎ. సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారామ్, కానిస్టేబుల్స్ వీరబాబు, నర్సింహా, ప్రసాద్, శ్రీను, హుస్సేన్ లను డిఎస్పీ రాజశేఖర్ రాజు అభినందించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎల్లారెడ్డి

# డివిజన్ ప్రచారంలో పాల్గొన్న బాల్ నింగని జంగయ్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాలతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య, ఎల్లారెడ్డి డివిజన్లో అభ్యర్థితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు మనవి చేయడమైనది ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మీ శెట్టి మనోహర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం క్రిస్టియన్ మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ సిహెచ్ అరుణ్ జ్యోతి మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తొట్ల భాను ప్రసాద్, బాబాయ్ తదితరులు పాల్గొన్నారు



## బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సమావేశంలో నూతన ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్..

### నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. భవిష్య ప్రణాళిక సమాలోచనలు రాబోవు సంస్థ గత స్థానిక ఎన్నికలు జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికల గురించి సుదీర్ఘంగా చర్చించటం జరిగింది అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు అందరూ ఏకమై ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీల సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధించాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగింది విద్యా ఉద్యోగం ఉపాధి, వైద్యం లక్షలు లక్షల ఖర్చు ఉన్నందున, ఉచిత విద్య ఉచిత వైద్యం కల్పించాలని పేదరిక నిర్మూలనలో భాగంగా రోటి కప్పుడా మఖాన్ ఉపాధి ద్వారా కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కార్యవర్గం సమీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్ ని నియమించి, నియామక పత్రం ను అధ్యక్షులైన బేరి రామచందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్



వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, అతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు, పాములేటి యాదవ్, సినీ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎగిరేది

## కాంగ్రెస్ జెండా సిహెచ్ యాదయ్య, మల్లేష్ యాదవ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 08 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల సందర్భంగా 282 బూత్ లో పలు కాలనీలోని ఇంటింటి ప్రచారంలో భాగంగా మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్యమల్లేష్ యాదవ్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి యువ నాయకుడు నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం లొ పాల్గొని ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం నాయకులు మల్లేష్ యాదవ్,అల్లే కుమార్ మంత్రి బాలరాజ్,బిసి సెల్ మహేశ్వరం మండల్ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్, రాజు నాయక్,లోకేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్, మాణిక్యము కూడా మాజీ ఎంపీటీసీ వడ్డేమోని దాసు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తోపాటు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## హమాలి వర్కర్లు హక్కుల కోసం పోరాడాలి

## హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మూర్తి

మిర్యాలగూడ , నవంబర్ 8:-( వార్త మిర్రర్) హమాలి వర్కర్లు హక్కుల కోసం పోరాడాలని హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి కోరారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్లో రైల్వే హమాలి వర్కర్స్ యూనియన్ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే హమాలి వర్కర్లు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాలన్నారు. రైల్వే హమాలీలకు కనీస వేతనాలు అమలు ఏ విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ కార్మికులందరికి వర్తింపజేయాలన్నారు. అనంతరం నూతన కమిటీకి అధ్యక్షులుగా నంద్యాల వేణుధర్రెడ్డి, ఉపాధ్యక్షులుగా భాగ్య నాయక్, హుస్సేన్, డి.బాలు, ప్రధాన కార్యదర్శిగా బి. రెడ్యా నాయక్, సహాయ కార్యదర్శులుగా నాట్య నాయక్, పీవీ రమణ, పి.సైదులు కోశాధికారిగా జీ.బధ్య నాయక్, మరో పది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## పాఠశాలల్లో సంపూర్ణ వందేమాతర గీతాలాపన అమలు చేయాలని ప్రధానమంత్రి కి వినతి

### టి.వై.ఎం.ఎస్.ఈ.యు శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 8

పాఠశాలల్లో వందే మాతరం సంపూర్ణ గీతాలాపన అమలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కి తెలంగాణ యాదవ మహాసభ (టి.వై.ఎం.ఎస్.ఈ.యు) ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పక్షాన మేయిల్, స్పీడ్ పోస్ట్ ద్వారా వినతి పత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు. అలాగే ఈ నినాదం భారత స్వాతంత్ర్య సమరానికి ప్రాణం పోసిన నినాదంగా నిలిచిందని, ఈ పదజాలం భారతీయుల హృదయాల్లో దేశభక్తి జ్యోతి రగిలించినదని, వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం సంవత్సరకాలం పాటు వందేమాతరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం హర్షణీయని, "వందే మాతరం" పదం బంకిమ్ చంద్ర చటర్జీ రాసిన ఆనందమఠం నవలలో (1882) మొదట కనిపించిందని, మాతృభూమిని దేవతగా, భారతమాతగా భావించి ఆమెకు అర్పించిన గీతమని, ఈ గీతం దేశమంతటా విస్తరించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయుల్లో ఏకత్వం, త్యాగం, ధైర్యం పెంచిందని, బాల గంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్ర పాల్, అరవిందఘోష్ వంటి నేతలు ప్రతి సభలో "వందే మాతరం" నినాదాన్ని వినిపించేవారని, బ్రిటిష్ ప్రభుత్వం ఈ గీతాన్ని ప్రజలను ఉద్రేకపరిచే నినాదమని భావించి కొన్ని చోట్ల నిషేధించిందని అయినా ప్రజలు ధైర్యంగా పాడారని, 1905లో బంగాళ విభజన సమయంలో జరిగిన ఉద్యమంలో "వందే మాతరం" నినాదం ప్రధానంగా వినిపించి, ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపిందనని, ఇది క్రమంగా దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యోద్యమానికి ప్రతీకగా మారిందని, పాఠశాలలు, సమావేశాలు, ఊరేగింపులలో ఈ గీతం వినిపించేదని, 1947లో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత "వందే మాతరం"ను జాతీయ గీతంగా ప్రకటించారని, గీతం భారత స్వాతంత్ర్యోద్యమానికి హృదయధ్వనిగా మారిందని, ఇది ప్రజలలో దేశభక్తిని, ఏకతను, త్యాగస్ఫూర్తిని రగిలించి స్వాతంత్ర్యం సాధించడానికి స్ఫూర్తినిచ్చిందని వినతి లో పేర్కొన్నట్లు, వందేమాతరం అంటే మాతృమూర్తికి, భారతమాత కు వందనమని ఆయన తెలిపారు.



## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేసిన దంటిక అశోక్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 08 ( వార్త మిర్రర్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కస్తూర్బా గిరిజన పాఠశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థులకుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిమాని ,కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి దంటిక అశోక్ యాదవ్ పదివేల విలువగల క్రీడా సామాగ్రి ని పాఠశాల యాజమాన్యానికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఆటలలో కూడా నైపుణ్యత సాధించి జిల్లా రాష్ట్ర స్థాయిలో మహిళల క్రీడా సత్తా చాటి గురువులకు తల్లిదండ్రుల భవిష్యత్ లో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. నా తరఫున మీ పాఠశాలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివరంజిని,నాయకులు రాచకొండ రమేష్ బాబు, బైకని నరేందర్ యాదవ్,ఉప్పల వెంకటేష్, చిలకం మహేష్ తదితరులు పాల్గొన్నారు



## నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో తార్నాక లో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 8.....తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం తార్నాక లో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ "రేవంత్ రెడ్డి ప్రజల నాయకుడు, తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న సత్యసంధుడైన నాయకుడు. ఆయన ఆరోగ్యం, ఆయుష్షు వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించడం ద్వారా ఈ జన్మదినాన సీఎం రేవంత్ రెడ్డి కి నిజమైన బహుమానం అందిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి ప్రవీణ్, నరసింహ, శ్రీకాంత్ గౌడ్, భీంజి, చంద్రమౌళి, నరసమ్మ, బాలకృష్ణ ముదిరాజ్, మల్లేష్, రాజ్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నవీన్ యాదవ్ గెలుపు కోసం నల్గొండ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు సలీం ఇంటింటి ప్రచారం

మిర్యాలగూడ , నవంబర్ 8:-( వార్త మిర్రర్) జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఆశీర్వదించి, భారీ మెజార్టీతో గెలిపించాలని నల్గొండ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఏ.సలీం కోరారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండలో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరగాలంటే నవీన్ యాదవ్ గెలుపుతోనే సాధ్యమవుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అభివృద్ధి కోసం నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని సలీం కోరారు.

# భువనగిరి పట్టణ కేంద్రంలో సదర్ ఉత్సవాలు ఆకట్టుకున్న దున్నపోతుల విన్యాసాలు!

### సదర్ ఉత్సవాలకు హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలని ఘనంగా నిర్వహించారు, సదర్ ఉత్సవం కోలాహలంగా నెలకొంది, వేడుకలను తిలకించేందుకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు, ఈ సదర్ ఉత్సవాల్లో ప్రముఖులు పాల్గొని సందడి చేశారు, సదర్ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆర్.ఎస్.కె ఫౌండేషన్ అధినేత, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ మా యాదవ మిత్రులు తమ సంస్కృతిక ప్రతీకగా దీనిని జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు, తెలంగాణ రాష్ట్ర పండుగగా ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం, ఐక్యమత్యాన్ని ప్రదర్శించడానికి ఇదొక వేదిక అని తెలిపారు, ఈ సదర్ సమ్మేళనంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజా ప్రతినిధులు, శ్రీకృష్ణ యాదవ సంఘం నాయకులు, భువనగిరి పట్టణ ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా ఓయూ లో ఘనంగా తెలంగాణ సంక్షేమ సారధి సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన బీసీఎస్ఎఫ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 8 ....అలుపెరగని వీరుడు, ప్రజా సంక్షేమ రదసారధి, బీసీ 42 శాతం రిజర్వేషన్ కార్యాసాదకుడు, తెలంగాణ రైసింగ్ 2047 అపర భగీరదుడు, తెలంగాణ సూపరి పాలకుడు,నల్లమల్ల ముద్దు బిడ్డ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలు బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఓయూ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ సీఎంకు భగవంతుడు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, మంచిగా ఉండాలి అని వారికి మనోధైర్యం ఇవ్వాలి అని వారు తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని, అదేవిదంగా బీసీ రిజర్వేషన్ సాధన కోసం అఖిల పక్షం ను ఢిల్లీ కి తీసుకోని పోయి,పార్లమెంట్ సమావేశంలో బీసీ బిల్లు ను ప్రవేశ పెట్టే విధంగా రాహుల్ గాంధీ నాయకత్వం లో ప్రధాన మంత్రి పై ఒత్తిడి తీసుకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని ప్రదానంగా కోరుతమున్నామన్నారు. తెలంగాణ రాష్టాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విదంగా, విద్యారంగంలో సమూల మార్పులు చేయాలని, రాబోయే కాలంలో జాబ్ క్యాలెండరు విడుదల చేయాలని వారు కోరారు. యూనివర్సిటీ లో అధ్యాపకులు నియామకం చేయాలని, ఫీజు రియంబర్స్ మెంట్ సాధ్యమైనంత వరకు విడుదల చేయాలని వారు తెలిపారు. ఈ



కార్యక్రమం లో విద్యార్థి నాయకులు భూషణ్, చేరాల వంశీ, నూకల మధు, సానబోయిన సంతోష్,అల్లి అంజన్ యాదవ్, సిద్దు యాదవ్,వెంబటి అభిలాష్, గణేష్, నిఖిల్, శశి, సాయి,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ లెజెండరీ లీడర్ జార్జిరెడ్డి స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపన కోసం పోరాడుదాం: జార్జిరెడ్డి పిడిఎస్‌యూ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 8 ....జార్జిరెడ్డి పిడిఎస్ యూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జార్జిరెడ్డి పిడిఎస్ యూ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో జార్జిరెడ్డి పిడిఎస్ యూ జండా ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ .ఎస్.నాగేశ్వర రావు ఎగురవేశారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికిముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కొండా.నాగేశ్వర రావు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ అరుణ తార జార్జిరెడ్డి ఆశయాల సాధనకు జార్జిరెడ్డి పిడిఎస్ యూ నిజాయితీగా పోరాడుతుందని అన్నారు. జార్జిరెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ సంతాప తీర్మానం ప్రకటించారు. రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి జండా ఆవిష్కరణ కార్యక్రమ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి లు మాట్లాడారు. జార్జిరెడ్డి పిడిఎస్ యూ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా సామాజిక తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళ.అజయ్, స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు చాగంటి రాజేష్, బి.సి. స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కమ్మనబోయిన సైదులు, ఓయు జాక్ నేతలు కొత్తపల్లి తిరుపతి, భీమా నాయక్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, స్వెరో స్టూడెంట్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ నవీన్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అజయ్, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు వినోద్, జాతీయ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చీరాల వంశీ,తెలంగాణ స్టూడెంట్ పరిషత్ రాష్ట్ర



నాయకులు నూకల మధు, జనసేన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు వినోద్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పిడిఎస్ యూ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, జిల్లా కోశాధికారి ధనుష్, జిల్లా నాయకులు నవ్య శ్రీ సరస్వతి,మమత, ఓయూ నాయకులు సంతోష్, రంజిత్, తిరుపతి, కార్తీక్, మధు, హరీష్,శ్రీకాంత్,భగత్,పవన్, నజీర్,వినీల్,ఎం.కార్తీక్,వెంకటేష్, శ్రీను, శశాంక్,శ్రవణ్, వీరబాబు, దిలీప్,వినీత్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు..

# భారత్ వైపు.. స్టార్టప్స్ చూపు...

### మన మార్కెట్లో విస్తరణపై సింగపూర్, కెనడా అంకురాల ఆసక్తి భారీ మార్కెట్, అధిక వృద్ధి అవకాశాలే కారణం



న్యూఢిల్లీ: దేశీయంగా భారీ మార్కెట్, వేగవంతమైన ఆర్థిక వృద్ధి తదితర అంశాల కారణంగా పలు అంతర్జాతీయ అంకుర సంస్థలు భారత మార్కెట్లో విస్తరించే యోచనలో ఉన్నాయి. సింగపూర్, కెనడా తదితర దేశాలకు చెందిన స్టార్టప్స్ వీటిలో ఉన్నాయి. హాంకాంగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పార్క్స్ కార్పొరేషన్ (హెచ్‌కేఎస్‌టీపీ) నిర్వహించిన గ్లోబల్ పిచ్ కాంపిటీషన్ 'ఎపిక్ 2025'లో పాల్గొన్న సందర్భంగా పలు విదేశీ అంకుర సంస్థలు భారత్‌పై ఆసక్తి వ్యక్తం చేశాయి. 70 పైగా దేశాలకు చెందిన 100 స్టార్టప్స్ నుంచి ఈ కాంపిటీషన్‌కి సుమారు 1,200 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో భారత్ నుంచి రెండు అప్లికేషన్లు ఉన్నాయి. ఈ దరఖాస్తులను ప్రధానంగా డిజిటల్ హెల్త్ టెక్, ఫిన్‌టెక్, గ్రీన్‌టెక్ అని మూడు కేటగిరీలుగా వర్గీకరించారు. ఎంట్రప్రెన్యూర్లను వర్ధమాన మార్కెట్లు, ఇన్వెస్టర్లు, ప్రపంచ స్థాయి ఆవిష్కరణల వ్యవస్థలకు అనుసంధానం చేసేందుకు ఎపిక్ 2025 తోడ్పడుతుందని హెచ్‌కేఎస్‌టీపీ చైర్మన్ సన్నీ తెలిపారు.

**సానుకూల పరిస్థితులు ఆకర్షణీయం..**

భారత్‌లో స్టార్టప్‌లకు అనువైన వ్యవస్థ ఉందని బ్యాటరీ రీసైక్లింగ్ కార్యకలాపాలు సాగించే సింగపూర్ సంస్థ న్యూ బ్యాటరీ మెటీరియల్స్ చైర్మన్ బ్రయాన్ తెలిపారు. ఇక్కడ భారత్‌లో పెద్ద సంఖ్యలో టూ%-%వీలర్లు, త్రీ%-%వీలర్లతో భారీ మార్కెట్ ఉందని తెలిపారు. బ్యాటరీ రీసైక్లింగ్ వ్యాపారం నిర్వహిస్తున్న స్టార్టప్‌లు మెరుగ్గా రాణిస్తున్నాయని వివరించారు. భారత ప్రభుత్వ విధానాల గురించి మరింత తెలుసుకోవడంపై ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రీన్‌టెక్ కేటగిరీలో న్యూ బ్యాటరీస్ మెటీరియల్స్ విజేతగా నిల్చింది. మరోవైపు, ఏ ఇన్వెస్టరుకైనా భారత్‌లో పెట్టుబడులకు గణనీయంగా అవకాశాలు ఉన్నాయని ఎయిర్ కార్గో సాఫ్ట్‌వేర్ తయారు చేసే సింగపూర్ కంపెనీ 'బెల్లి' ప్రోడక్ట్ ఇంజినీర్ జేడెన్ తెలిపారు. భారత్‌లో అంకురాలకు మంచి భవిష్యత్తు ఉండగలదన్నారు. భారత మార్కెట్లోకి ప్రవేశించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కెనడాకి చెందిన కేఏ ఇమేజింగ్ ప్రెసిడెంట్ అమోల్ ఎస్ కార్నిక్ చెప్పారు. సైన్స్, మెడికల్ టెక్నాలజీల అభివృద్ధికి భారత ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుండటం తమకు ఒక అవకాశంగా ఉపయోగపడగలదని పేర్కొన్నారు. తమ సంస్థకు అనువైన మరిన్ని విధానాలపై అధ్యయనం చేస్తామని వివరించారు.